జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 17 నవంబర్ 2026 పేజీలు:21



వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆలేరు నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రం గ్రామ సర్పంచ్ కంతి మధు, ఏపిఎం సత్యనారాయణ ప్రారంభించారు.

వివరాలు 2లో

ఏళ్ల నిరీక్షణకు తెర.. అర్హులందరికీ చేయూత!

- పార్టీలకతీతంగా పింఛన్ల మంజూరే లక్ష్యం: ఎమ్మెల్యే మందుల సామెల్

- పేదల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం - గత పాలనలో ఎదురుచూపులు..

కాంగ్రెస్ పాలనలో కొత్త పింఛన్ల మంజూరు- రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పాలన కొనసాగుతోంది:

ఎమ్మెల్యే సామెల్ - ఆనాటి పోరాట శ్రమనే నా భారీ విజయానికి నాంది



తుంగతుర్తి, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):

అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాలకు సంబంధించి సోమవారం చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మందుల సామెల్ అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరి పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు అందించడం ద్వారా వారి జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.

మిగతా 2 లో

పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

- 30 ఫిర్యాదులు స్వీకరణ

- పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

-- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16: (ప్రజా జ్యోతి)

పిల్లల హక్కుల పరిరక్షణతో పాటు, వారికి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.



పిల్లల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గోగుల సరితతో కలిసి కలెక్టర్ పిల్లల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతా 2 లో

ఈనెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలి -- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16:(ప్రజా జ్యోతి)

కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 19 నుంచి డిసెంబర్ 20 వరకు ఈ పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని కుటుంబాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్ నుంచి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2 లో

పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి – 30 ఫిర్యాదులు స్వీకరణ

మొదటిపేజీ తరువాయి





సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు, వారి తల్లిదండ్రులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు.ప్రజావాణిలో ఓ బాలిక కాలి శస్త్రచికిత్సకు ఆర్థిక, వైద్య సహాయం కోరగా కలెక్టర్ వెంటనే స్పందించారు. డీఎంహెచ్ఓ తో మాట్లాడి అవసరమైన వైద్య సహాయం అందించేలా చర్యలు తీసుకున్నారు. అలాగే మనవరాలి వైద్య చికిత్స కోసం వచ్చిన ఓ వృద్ధుడి విజ్ఞప్తి పైనా స్పందించి, సంబంధిత వైద్య అధికారులతో మాట్లాడి చికిత్స అందించేలా కృషి చేశారు.పిల్లల సమస్యల పరిష్కారంలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, న్యాయబద్ధంగా పరిష్కరించాలని ఆదేశించారు. పిల్లల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.జిల్లాలో తొలిసారిగా నిర్వహించిన పిల్లల ప్రత్యేక ప్రజావాణి కి మొత్తం 30 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, జిల్లా శిశు సంక్షేమ అధికారిణి లావణ్య కుమారి, టీసీపీఓ గణేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రెగ్యులర్ ప్రజావాణి కి 158 దరఖాస్తులు

మరోవైపు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 63, ఇతర శాఖలకు సంబంధించి 95 దరఖాస్తులు అందాయి. పిల్లల ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన 30 ఫిర్యాదుల తో కలిపి మొత్తం 188 దరఖాస్తులు స్వీకరించారు.సాధారణ ప్రజావాణిలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్ఓ దశరథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

ఈనెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కుటుంబాన్ని పోషించే 18 నుంచి 59 సంవత్సరాల వయసున్న వ్యక్తులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి కుటుంబం ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న కుటుంబాలు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని కుటుంబాలకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. వయసు ధ్రువీకరణకు ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ పథకానికి ఎలాంటి దరఖాస్తు రుసుము, ఫీజు లేదా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, ఉచితంగా దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని వివరించారు.కుటుంబాన్ని పోషించే వ్యక్తి బీమా పొందే వ్యక్తిగా, కుటుంబ సభ్యులు నామినీలుగా ఉంటారని తెలిపారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. నామినీ మైనర్ అయిన సందర్భంలో బీమా పొందే వ్యక్తి సమ్మతితో మరో వ్యక్తిని నామినీగా ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు కార్యాలయాల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రానికి ఒక ఇన్‌చార్జిని నియమించాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. మూడు నుంచి నాలుగు క్లస్టర్లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించి గ్రామపంచాయతీల వారీగా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.రేషన్ కార్డు ఆధారంగా ఆన్‌లైన్ దరఖాస్తుల్లో ముందుగానే వివరాలు నమోదు చేసి ఉంటాయని, జిల్లాలో సుమారు 4.86 లక్షల కుటుంబాలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తుల నమోదులో కుటుంబ పోషకుడు, నామినీల వివరాలను తప్పనిసరిగా జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు.దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డులను జతచేయాలని, వాటిని మొబైల్ యాప్ లేదా వెబ్ పోర్టల్ ద్వారా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. దరఖాస్తుల హార్డ్ కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో భద్రపరచాలని ఆదేశించారు. దరఖాస్తుదారుల నుంచి ఇటీవల తీసిన ఫొటోలు లేదా ప్రత్యేక డిక్లరేషన్లు అవసరం లేదని, అప్లికేషన్‌తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉంటే సరిపోతుందని స్పష్టం చేశారు.ఈ పథకంపై గ్రామాలు, మున్సిపాలిటీల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని, ముందుగానే గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 20 వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, మండల ప్రత్యేక అధికారులు ప్రతిరోజూ స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. పర్యవేక్షణ బాధ్యతలను ఎంపీడీవోలు, ఎంఈవోలు, తహసీల్దార్లు, ఏఈపీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపీవోలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్ నాయక్, డీపీవో తరుణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల నిరీక్షణకు తెర.. అర్హులందరికీ చేయూత!

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పాలన కొనసాగుతోందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,పింఛన్ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ నూతన పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని తెలిపారు.నూతన పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే మందుల సామెల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయి బాబా, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, ఎంపీడీవోలు చలపతి, సునీత, తాహసిల్దార్ దయానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రేగటి రవి గౌడ్, వెంకన్న, మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గుడిపాటి సైదులు, జయసుధ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఆత్మ కమిటీ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, గ్రంధాలయ చైర్మన్ గంగరాజు యాదవ్,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు, మూడు మండలాల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

అనంతరం వారు మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మంచి దాన్యం తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, ఏఈఓ భార్గవి, పిఎసిఎస్ డైరెక్టర్ స్వరూప, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, నిర్వాహకులు భాగ్య బాలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు, పెండ్యాల నాగరాజు, దూడల సంతోష్, బాలరాజు, సునీత, శ్రీశైలం, లలిత, సఫియా, నవనీత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

కరివిరాల కీర్తిని అంతర్జాతీయ స్థాయికి చేర్చిన మహేష్ రెడ్డి!

సమాజ సేవకు అంతర్జాతీయ గుర్తింపు..

ఇంటర్నేషనల్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డుతో ఘనమే సత్కారం







నడిగూడెం, నవంబర్16,ప్రజాజ్యోతి:

సమాజ సేవా రంగంలో విశేష కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కరివిరాల గ్రామానికి చెందిన గార్లపాటి మహేష్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. సామాజిక సేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, సేవా కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యం, సమాజ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తిస్తూ ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నేషనల్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డుతో ఘనంగా సత్కరించారు.తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ప్రముఖ రవీంద్రభారతిలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో సమాజానికి విశేష సేవలందిస్తున్న ప్రతిభావంతులను ఎంపిక చేసి ఈ సందర్భంగా పురస్కారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరివిరాల గ్రామానికి చెందిన గార్లపాటి మహేష్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయి పురస్కారాన్ని అందజేసి అభినందించారు.సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం, అవసరమైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగడం వంటి అంశాల్లో మహేష్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయమని పలువురు కొనియాడారు.గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు గుర్తింపు పొందడం సాధారణ విషయం కాదని, ఇలాంటి పురస్కారాలు మరింతమందిలో సేవా స్ఫూర్తిని నింపుతాయని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ అవార్డు మహేష్ రెడ్డి ఇప్పటివరకు సాగించిన సేవా ప్రయాణానికి గుర్తింపుగా నిలవడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందించనుంది.కరివిరాల వంటి గ్రామం నుంచి ఎదిగి అంతర్జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకోవడం నడిగూడెం మండల ప్రజలకు గర్వకారణంగా మారింది. తమ గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిన మహేష్ రెడ్డిని చూసి గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు, స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ వి.ఆర్. శ్రీనివాస్, నటుడు దొరై, హైకోర్టు న్యాయమూర్తి రవికుమార్, యాంకర్ శిల్పికతో పాటు పలువురు ప్రముఖులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణే సమాజ బాధ్యత..

- పిల్లల అభిప్రాయాలకు తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇవ్వాలి..

- బాలల దినోత్సవంలో అవగాహన..- మహిత, ఎస్‌బీఐ ఆధ్వర్యంలో

- ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..



నల్గొండ నవంబర్ 16,(ప్రజా జ్యోతి):

మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ ఫౌండేషన్ సహకారంతో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల హక్కులు, తల్లిదండ్రుల బాధ్యతలు, బాలబాలికల మధ్య లింగ సమానత్వం, పిల్లల పట్ల తల్లిదండ్రులు వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు.పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను తల్లిదండ్రులు ఓపికగా విని, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల పిల్లలు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోకూడదని వివరించారు. అలాగే పిల్లల సంపూర్ణ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, మంచి ఆహారపు అలవాట్లను చిన్ననాటి నుంచే అలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఆరిష్య, డాక్టర్ స్నిగ్ధ, ఎస్‌బీఐ ఫౌండేషన్ మేనేజర్ గౌతమ్, సీ ఎస్ టీ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్, నేస్తం సొసైటీ డైరెక్టర్ కట్టా వెంకన్న, లింక్ వర్కర్లు, లైఫ్ సీబీఓ సభ్యులు, తల్లిదండ్రులు, ఏఆర్‌టీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక సోమవారం సందర్భంగా వెంపటి శివాలయంలో ప్రత్యేక పూజలు

– భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన శివస్వాములు

– తప్పట్ల ఎల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు

తుంగతుర్తి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):



కార్తీక మాసం సోమవారం సందర్భంగా తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తప్పట్ల ఎల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో శివ స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.కార్తీక మాసంలో శివారాధనకు విశేష ప్రాధాన్యత ఉండటంతో శివస్వాములు భక్తితో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ లోకకల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు.కార్తీక మాసంలో శివుని ఆరాధించడం ద్వారా ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం పెంపొందుతాయని గురుస్వామి ఎల్లయ్య పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చైర్మన్ ఎర్నేనికుసుమ బాబు

కోదాడ టౌన్ ,నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని 28వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. 28వ వార్డు కౌన్సిలర్ తోట జ్యోతి శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సి పల్ చైర్మన్ యెర్నేని కుసుమ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు నాయకులు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.



పాఠశాల బోధనతో పాటు పరిశోధనా రంగంలో ప్రతిభ

పెన్‌పహాడ్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):



ఒకవైపు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూనే, మరోవైపు సమాజ హితం కోరే అంశాలపై లోతైన పరిశోధనలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు సూర్యాపేట జిల్లా, పెన్‌పహాడ్ మండలం, అన్నారం (ఎన్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ డా. షేక్ జెబున్నీసా. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వేదికగా నవంబర్ 13 నుండి 15 వరకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 45వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ వార్షిక సదస్సులో ఆమె తన పరిశోధనా పత్రాన్ని సమర్పించి విద్యావేత్తల ప్రశంసలు అందుకున్నారు.ఈ జాతీయ స్థాయి సదస్సులో "తెలంగాణలో ముస్లిం మహిళలకు వ్యవస్థాపకత ద్వారా సాధికారత: అభివృద్ధి, సవాళ్లు అవకాశాలు" అనే కీలక అంశంపై డా. జెబున్నీసా తన పరిశోధనా పత్రాన్ని ప్రజెంట్ చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ముస్లిం మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడంలోనూ, స్వయం ఉపాధి పొందడంలోనూ 'వ్యవస్థాపకత' ఏ విధంగా కీలక పాత్ర పోషిస్తుందో ఆమె తన పరిశోధన ద్వారా కళ్లకు కట్టారు. అంతేకాకుండా, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లోకి అడుగుపెడుతున్న మహిళలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సవాళ్లను, వాటిని అధిగమించి అభివృద్ధి చెందడానికి ఉన్న అవకాశాలను శాస్త్రీయంగా విశ్లేషించారు.దేశవ్యాప్తంగా ప్రముఖ చరిత్రకారులు, మేధావులు పాల్గొన్న ఈ సదస్సులో గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పరిశోధనా పత్రాన్ని సమర్పించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. తమ పాఠశాలకు, మండలానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన డా. షేక్ జెబున్నీసాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రముఖులు ఘనంగా అభినందించారు.



దాతృత్వాన్ని చాటుకున్న సత్యమేవ జయతే సేవాసమితి

– యాచకులకు దుప్పటి, మంకీ క్యాప్, బుట్ట భోజనం పంపిణీ అభినందనీయం

– సీనియర్ వైద్యులు డాక్టర్ సుబ్బారావు









కోదాడ టౌన్ నవంబర్ 16(ప్రజా జ్యోతి):

సత్యమేవ జయతే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాదెళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో దేవాలయాల వద్ద, వివిధ కూడలి వద్ద బస్టాండ్ లో ఉంటున్న యాచకులకు దుప్పటి, మంకీ క్యాప్, బుట్ట, భోజనం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, సత్యాన్వేషణ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్రబాబు లు పాల్గొని యాచకులకు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ నాదెళ్ల బాలకృష్ణ సత్యమేవ జయతే సేవా సమితిని స్థాపించి ఆ సేవా సమితి ద్వారా కోదాడ పరిసర ప్రాంతాల్లో ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చలికి యాచకులు ఇబ్బంది పడుతున్నారని గమనించి వారికి దుప్పటి మంకీ క్యాప్ ఒకరోజు భోజనం ఏర్పాటు చేయడం దానికి మేము రావడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజులలో కోదాడ పరిసర ప్రాంతాలలో సత్యమేవ జయతే సేవాసమితి ద్వారా ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబాక భాస్కర్ నాదెళ్ల సత్య అనంతలక్ష్మి ఆర్ నాగేశ్వరరావు పుష్యమి రహీం తదితరులు పాల్గొన్నారు.

గల్లీకో బెల్టు షాప్

- విచ్చలవిడిగా అక్రమ మద్యం అమ్మకాలు - కిరాణం కోట్టుల్లా బెల్ట్ షాపులు

- దాబాల్లోనూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లోనూ అక్రమ సెట్టింగులు

- ఒక్కో వైన్స్ నుంచి నెలనెలకు ముడుపులు - చెడిపోతున్న యువత

- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

ఆలేరు నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

గ్రామాలలో గల్లీకో బెల్టు షాపు దర్శనమిస్తున్నాయి. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లోను దాబాలలోను కిరాణా దుకాణంల అక్రమ మధ్య విక్రయాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదారుల వెంట ఉన్న దాబాలలో నిబంధనలకు తూట్లు పొడుస్తూ యదేచ్ఛగా నడుస్తున్న అనధికారిక సిట్టింగులు, అక్రమ దందాలను ఉక్కుపాదంతో అనచి వేయవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు పర్యవేక్షణ పూర్తిగా గడి తప్పిందన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవలసినా బాధ్యత గాలికి వదిలేసిన ఆరోపణలు వస్తున్నాయి. దీని వెనుక అధికార యంత్రాంగానికి నెలవారీగా మూడుతున్న ముడుపులు అసలు కారణమని ప్రచారం ప్రస్తుతం స్థానికంగా అక్కడక్కడ మాట్లాడుకుంటున్నారు.

అక్రమ సెట్టింగులు

పట్టణంతోపాటు గ్రామాలలో గల్లీకో బెల్ట్ షాపు ఉన్నాయి. కిరాణం దుకాణాలకు ప్రజలు వచ్చి ఎలా కొనక పోతారో అలాగనే గల్లికో కిరాణం షాప్ ల బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. బయట పేర్లు దాబాలు లోపల మద్యం అమ్మకాలు, చివరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల లో కూడా మద్యం తాగుతూ చెడిపోతున్నారు. నిర్ణీత సమయంలో సంబంధం లేకుండా మద్యం విక్రయాలు సాగుతున్నాయి అన్న ఫిర్యాదులు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నాయా , వాటికి మద్యం సరఫరా ఎక్కడినుండి జరుగుతుంది. అనే అంశంపై ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి సాదించవలసిన అవసరం ఉంది. ప్రధాన రహదారుల వెంట ఉన్న కొన్ని దాబాలో మద్యం సేవించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అనుమతులు లేకుండా నిబంధనాలను గాలికి వదిలేసి దర్జాగా కొనసాగిస్తున్నారు. అక్రమ విక్రయాలు బహిరంగంగా మద్యం సేవించే పరిస్థితులు ఉంటే వాడిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖకే అధికారం ఉంటుంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తనిఖీలు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



ఒక్కొక్క వైన్స్ నుంచి ముడుపులు మూడుతున్నట్లు సమాచారం

వైన్స్ నుండి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసేందుకు సంబంధిత శాఖ అధికారులకు ముడుపులు మూడుతున్నట్లు ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలు సంబంధించి అధికారిక నిర్ధారణ వెలుగులోకి రావాల్సి ఉంది ఆరోపణలు నిజమైతే మద్యం అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయవలసిన వ్యవస్థల పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతాయి.

వైన్స్ నుండి బెల్ట్ షాపులకు మద్యం ఎలా చేరుతుంది

ఆలేరు పట్టణంతోపాటు కొలనుపాక గ్రామానికి కలిపి ఐదు బెల్ట్ షాపులు ఉన్నాయి. వాటి నుండి మద్యం సరఫరా ఎలా అవుతుంది అనే అంశంపై అక్కడక్కడ చర్చ జరుగుతుంది. వైన్స్ ల నుండి గ్రామాలకు ఆటోల ద్వారా బైకుల ద్వారా మద్యం బాటిల్లు వాహనంలో అమర్చి బెల్టు షాపుల నిర్వాహకులు దర్జాగా మందు తీసుకెళ్తుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టు



వ్యవహరిస్తున్నారు.

మద్యం తాగి యువత భవిష్యత్తు నాశనం

గతంలో ఎవరో ఒకరు మందు తాగేవారు ఇప్పుడు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడా మందు కు బానిస అవుతున్నారు. చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు మందుకు బానిసలు అవుతూ రోడ్ల వెంబడి తిరుగుతున్నారు. చిన్న వయసులోనే మద్యానికి అలవాటు పడడం కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు యువకులకు మద్యం అందుబాటులో ఉండకుండా కట్టడి చేయవలసిన అవసరం ఎక్సైజ్ శాఖ అధికారులకు ఉంది. మద్యం అక్రమ విక్రయాలపై వస్తున్న ఆరోపణలపై పై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వైన్స్ ల నుండి బెల్ట్ షాపులకు మద్యం ఎలా చేరుతుంది దాబాలలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై అధికారులు సమాధానం చెప్పాలి. యువతను ముఖ్యంగా మద్యం నికి బానిస కాకుండా చూడవలసిన బాధ్యత ఉన్నది.

అదాని ఫౌండేషన్ సహాయంతో పశు వైద్య శిభిరం

పాలకవీడు, నవంబర్ 16(ప్రజా జ్యోతి):

పాలకవీడు మండల పరిధిలో ని శూన్యం పాడు గ్రామంలో పాడి పశువులకు అదానీ ఫౌండేషన్ వారి సహాయ సహకారం తోసోమవారం రోజున పశు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో 55 పాడి పశువులకు గర్భకోశ చికిత్స, 50 చిన్న దూడలకు నట్టల మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ శిబిరంలో కాల్సియం, మెగ్నీషియం లవణాలు,లవణ మిశ్రమాలు రైతులకు గ్రామ సర్పంచ్ ద్వారా అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీమా నాయక్ , అదానీ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రాజబాబు , జన్ పహాడ్ పశు వైద్య అధికారి డా.డి. శ్రీనివాస్ , దామరచర్ల పశు వైద్య అధికారి సందీప్ కుమార్ సిబ్బంది ఎల్ ఎస్ ఎ కృష్ణా, గోపాలమిత్ర బాలస్వామి,బాలకృష్ణ, మధు,దేవి,గ్రామ రైతులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తా

- ఘనంగా కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం





కోదాడ టౌన్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణ రావు తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలోని కోదండ రామాలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు నూతన కార్యవర్గ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి వెంపాటి వెంకటేశ్వరరావు, కోశాధికారి గాదంశెట్టి శ్రీనివాసరావు తో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు సహాయ, సహకారాలు అందిస్తూ అందరిని ఐక్యంగా కలుపుకొని పోయి ఆర్యవైశ్య సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ మా శెట్టి అనంతరాములు, పైడిమర్రి సత్తిబాబు, నీలా సత్యనారాయణ, ఓరుగంటి బ్రహ్మం, ఇమ్మడి రమేష్, పైడిమర్రి వెంకటనారాయణ, చారుగొండ్ల రాజశేఖర్, యాద రమేష్, మేళ్లచెరువు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చింతాబాబు మాదిగకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు

న్యూఢిల్లీలో జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో పురస్కార ప్రదానం

కోదాడ వాసి చింతాబాబు మాదిగకు అరుదైన గౌరవం

న్యూఢిల్లీలో 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు' ప్రదానం

కోదాడ టౌన్ ,నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

కోదాడ ప్రాంతానికి చెందిన ప్రముఖ దళిత ఉద్యమకారుడు చింతాబాబు మాదిగ ప్రతిష్ఠాత్మక 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు'ను అందుకున్నారు. సోమవారం న్యూఢిల్లీలోని కరోల్ బాగ్ కళామందిరంలో జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డు గ్రహీతల సత్కార సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కరోల్ బాగ్ ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే, నేషనల్ లీగల్ అడ్వైజర్ సుధారాణి మరియు జాతీయ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణలు కలిసి చింతాబాబు మాదిగకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా చింతాబాబు మాదిగ మాట్లాడుతూ

1990 నుండి నేటి వరకు సుదీర్ఘంగా 35 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కొనసాగుతూ జాతికి సేవ చేస్తున్నానని తెలిపారు. మార్గదర్శి యూత్ స్ఫూర్తి, స్వచ్ఛంద దళిత ఉద్యమ కార్యక్రమాలలో తాను చేసిన సామాజిక సేవలను గుర్తించి జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఈ అవార్డు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 'దళిత రత్న మాదిగ' బిరుదును అందుకున్నానని, నేడు జాతీయ స్థాయిలో అంబేద్కర్ అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవార్డు అందించిన అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణకు, తనకు నిరంతరం సహకరిస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగలకు మరియు తన సొంత ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బిఎన్ తిమ్మాపురం పునరావాస నూతన గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ నవంబర్ 16(ప్రజాజ్యోతి)

భువనగిరి మండలం,బి ఎన్ తిమ్మాపురం పునరావాస ఆర్ అండ్ ఆర్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను మన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి నిధులు సాధించి వారి ఆధ్వర్యంలో నూతన గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని, అభివృద్ధి పనుల విషయంలో, ముక్యంగా విద్యార్థులు చదువుకునే పాఠశాల భవనాలు, సీసీ రోడ్లు,డ్రైనేజీ కాలువల, హాస్పిటల్ వంటి నిర్మాణాలలో కచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు కొనసాగించాలని కోరారు అభివృద్ధి పనుల విషయంలో మీకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తనను సంప్రదించాలని కోరారు.సాధ్యమైనంత తొందరలో నూతన గ్రామాన్ని అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



రైతుల పోరాటం.. పత్రికా కథనాల ప్రభావం..

ఖానాపురం చెరువులో అక్రమ నిర్మాణం కూల్చివేత....

అనంతగిరి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

ైతుల పోరాటం, పత్రికల్లో వరుసగా వెలువడిన కథనాల ప్రభావంతో అధికారులు స్పందించారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ శివారులోని పెద్ద చెరువు శిఖం భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని సోమవారం రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు కూల్చివేశారు.ఖానాపురం పెద్ద చెరువు శిఖం భూమిని ఆక్రమించి కొందరు గోడ నిర్మాణం చేపట్టడంపై స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు భూముల ఆక్రమణను అడ్డుకోవాలని పెద్ద చెరువు రైతు సంఘం సర్పంచ్ షీలం నాగేంద్రబాబు, సంఘం సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నిరంతరం పోరాటం కొనసాగించారు.ఈ విషయంపై గత కొద్దిరోజులుగా దినపత్రికల్లో వరుస కథనాలు ప్రచురితం కావడంతో అధికార యంత్రాంగం కదిలింది. ఆర్డీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు.చెరువు శిఖం భూముల పరిరక్షణకు అధికారులు తీసుకున్న చర్యలపై స్థానిక రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో చెరువు భూముల ఆక్రమ ణలకు తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రభుత్వ చెరువుల ఆస్తులను కాపాడాలని రైతులు కోరుతున్నారు.



పాలేరు వాగుకు ఇసుక గాయాలు.. గోండ్రియాలలో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు!

ర్యాంప్ ఏర్పాటు చేసి ట్రాక్టర్లు, లారీలతో తరలింపు.. అనుమతులపై విచారణ జరపాలని గ్రామస్తుల డిమాండ్....

ప్రకృతి వనరులను కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ పాలేరు వాగులో ఇసుక తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగుతున్నాయంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు....!!!

అనంతగిరి, ప్రజా జ్యోతి నవంబర్ 16

అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామ సమీపంలో వాగులోకి ఏకంగా ర్యాంప్ ఏర్పాటు చేసి ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ వ్యవహారం కొనసాగుతోందా అంటూ ప్రశ్నిస్తున్నారు.

వాగులోనే ర్యాంప్ ఏర్పాటు..

పాలేరు వాగులో నీటి ప్రవాహానికి అడ్డుగా మట్టి, రాళ్లతో ర్యాంప్ ఏర్పాటు చేసి ఇసుకను తవ్వి తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. వాగు గర్భంలో ఇష్టానుసారంగా తవ్వకాలు జరపడం వల్ల వాగు సహజ స్వరూపం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇసుక తవ్వకాల ప్రభావంతో భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా, పరిసర వ్యవసాయ భూములు, తాగునీటి వనరులకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

అనుమతుల పేరుతో యథేచ్ఛగా రవాణా?

ప్రభుత్వ నిర్మాణానికి అనుమతి ఉందంటూ చెబుతూ, వాగులో నుంచి ఇతర ప్రాంతాలకు సైతం ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆదివారం కూడా అనుమతులు ఉన్నాయంటూ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని, దీనిపై ప్రశ్నించిన స్థానికులతో వాదనలకు దిగుతున్నారని చెబుతున్నారు. ప్రభుత్వ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను అడ్డుపెట్టుకుని ఇతర అవసరాలకు ఇసుక తరలిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



ఎమ్మెల్యే, తహసీల్దార్ పేర్లతో ప్రచారమంటూ ఆరోపణలు..

తమకు స్థానిక ఎమ్మెల్యే, తహసీల్దార్ మద్దతు ఉందంటూ ఇసుక రవాణాదారుడు ప్రచారం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణల్లో వాస్తవాలేమిటో అధికారులు విచారణ ద్వారా స్పష్టం చేయాలని కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణాపై ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి..

పాలేరు వాగులో ఏర్పాటు చేసిన ర్యాంప్‌ను పరిశీలించి, ఇసుక తవ్వకాలు, రవాణాకు సంబంధించి ఉన్న అనుమతుల వివరాలను బహిర్గతం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాలేరు వాగును అక్రమ ఇసుక తవ్వకాల నుంచి కాపాడాలని గోండ్రియాల గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విషాద ఘటన.. పంట కాలువలో పడి అనంతగిరి వాసి మృతి

- బైక్‌పై ఇంటికి తిరిగొస్తుండగా ప్రమాదం..

మరుసటి రోజు ఉదయం మృతదేహం గుర్తింపు

అనంతగిరి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

బైక్‌పై ఇంటికి తిరిగి వస్తున్న ఓ ట్రాక్టర్ డ్రైవర్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి పంట కాలువలో పడి మృతి చెందిన ఘటన అనంతగిరి మండల పరిధిలో విషాదాన్ని నింపింది. అనంతగిరి గ్రామానికి చెందిన చెవుల హనుమంతరావు (50) ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.పోలీసుల వివరాల ప్రకారం.. వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ అయిన హనుమంతరావు ఈ నెల 15వ తేదీ రాత్రి 7 గంటల సమయంలో తన బంధువు చల్లా నరసయ్యను కోదాడలో దించి వస్తానని బైక్‌పై ఇంటి నుంచి బయలుదేరాడు. అయితే రాత్రి గడిచినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. రాత్రంతా పరిసర ప్రాంతాల్లో వెతికినా అతని ఆచూకీ లభించలేదు.మరుసటి రోజు ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఖానాపురం గ్రామ శివారులో రోడ్డు పక్కన ఉన్న పంట కాలువలో హనుమంతరావు మృతదేహం పడి ఉన్నట్లు స్థానికుల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించి కన్నీరుమున్నీరయ్యారు.రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి పంట కాలువలో పడిపోవడంతోనే తన భర్త మృతి చెంది ఉంటాడని, ఆయన మరణంపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని భార్య చెవుల లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అనంతగిరి ఎస్సై ఏడుకొండలు తెలిపారు.



వాలీబాల్‌లో పొనుగోడు పూర్వవైభవం

- రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక
- జిల్లా స్థాయిలో సత్తాచాటిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు
- పీడీ రాంప్రసాద్‌కు సర్పంచ్ అభినందనలు

గరిడేపల్లి,నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

వాలీబాల్ క్రీడలో పొనుగోడు గ్రామం పూర్వవైభవాన్ని చాటు తోంది.గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీ ల్లో ప్రతిభ కనబరిచి సత్తాచాటా రు.ఈ నెల 11న యాదాద్రి భువ నగిరి జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో కట్టా జశ్వం త్,కొండల చరణ్ అండర్-17 విభాగంలో, నందిపాటి స్పర్జన బాబు అండర్-14 విభాగంలో పాల్గొన్నారు.వీరిలో కట్టా జశ్వంత్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కయ్యాడు.ఈ నెల 23న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు.

పీడీ కృషికి ప్రశంసలు

పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న రాంప్రసాద్ తక్కువ సమయంలో నే విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించి రాష్ట్రస్థాయి క్రీడాకారు లుగా తీర్చిదిద్దడం అభినందనీ యమని గ్రామ సర్పంచ్ కటికం వేణు అన్నారు.గతంలో పొనుగో డు గ్రామానికి వాలీబాల్ క్రీడతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ విద్యార్థుల ప్రతిభతో గ్రామానికి మళ్లీ క్రీడా గుర్తింపు వస్తోందని హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన కట్టా జశ్వంత్ తో పాటు పీడీ రాంప్రసాద్‌ను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. నరసకుమారి,ఉపాధ్యాయ బృందం,గ్రామ యువత,పెద్దలు విద్యార్థిని అభినందించారు.



కొల్లూరు పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు

ఆలేరు నవంబర్ 16(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో యాక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో బాలుడు దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల పిల్లలకు క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ, యాక్షన్ ఎయిడ్ సంస్థ వాలింటర్ శోభ రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రవీందర్, స్వాతి ,అనిత తదితరులు పాల్గొన్నారు.



శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లొ ఘనంగా మండల పూజ కార్యక్రమం నిర్వహణ



భువనగిరి,నవంబర్ 16(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని హరి హర పుత్ర దేవాలయం లొ ఘనంగా మండల పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోమవారం, మండల కాల మహోత్సవం పూజలు చెందావారూ అజయ్ శర్మ వన్నెటి హరినాధ శర్మ ఆలయ, ప్రధాన అర్చకులు జితేందర్ తివారి ఆలయ మండలకాల అర్చకులు రామాయణం సాయి మణిశర్మ ఆధ్వర్యంలో. ఉదయం,5.15 ని.లకు సుప్రభాతము -- ప్రభాతసేవ --మంగళ,వాయిద్యములతో ప్రారంభించుట 5.30 ని.లకు మహా గణపతి హోమము, 7.30 ని.లకు ఓంకార ధ్వజారో హణము7.40 ని.లకు గోపూజ, గం.7.50 ని.లకు హోమగుండ అవిర్భావము గం.9.15 ని.లకు మహాసు దర్శన హోమము.అన్న ప్రసాద వితర్ణ, అయ్యప్ప స్వాములకు, భక్తులకు. (1-30 మధ్యాన్నం నుండి 3-00 వరకు).సాయంత్రం: గం.5.30 ని.లకు ధ్వజకోడి పూజ, గం.8.30 ని.లకు ఉదకశాంతి, జపము, మండలకాల మహాసం కల్పము అష్టోత్తర శతకలశపూజ ఆశీర్వచ నములురాత్రి గం.9.30 ని.లకు పవళింపు సేవ, హరివ రాసనము.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు సెక్రెటరీ,దిండి సత్యం ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ చింత రవీంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటి మల్ల రాములు గురుస్వామి మరియు సభ్యులు మంచాల ఋషికేష్ పోకల సోమన్న చంద్రశేఖర్ మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్ గణపతి హోమం దాతలు మంచి కొండ వినోద్ రావుల శ్రీధర్ చింతా రవీంద్ర ఈరోజు సుమారుగా 200 మంది అయ్యప్ప స్వాములు,సాములు పాల్గొన్నారు అదే విధంగా 100 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.



కుమ్మరుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ

తుంగతుర్తిలో కుంభార్ సశక్తీకరణ్ కార్యక్రమం ప్రారంభం

తుంగతుర్తి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

సంప్రదాయ కుమ్మరి వృత్తికి ఆధునిక సాంకేతికతను జోడించి, వృత్తిదారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా భారత ప్రభుత్వ సూక్ష్మ, లఘు మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కే.వి.ఐ.సి) ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి లోని కుమ్మర సంఘ భవనంలో కుంభార్ సశక్తీకరణ్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కో కన్వీనర్ మద్దికుంట్ల ఎల్లయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ కోటమర్తి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుమ్మరి సారె నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామోద్యోగ్ వికాస్ యోజన 2026-27లో భాగంగా కుమ్మరి సారె నైపుణ్యాభివృద్ధి శిక్షణ పేరుతో నవంబర్ 16 నుంచి 25వ తేదీ వరకు పది రోజులపాటు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా సంప్రదాయ కుమ్మరి వృత్తిదారులకు ఆధునిక పద్ధతుల్లో కుండలు, మట్టి పాత్రలు, ఇతర మట్టి ఉత్పత్తుల తయారీలో నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు వృత్తిదారుల ఆదాయాన్ని మెరుగుపరచడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సలిగంటి వీరేంద్ర మాట్లాడుతూ కుమ్మరి వృత్తిని ప్రోత్సహించడం, సంప్రదాయ కళను కాపాడటం, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడం ద్వారా వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందనీ, వికసిత్ భారత్, మై ఖాదీ మై ప్రైడ్ నినాదాలకు అనుగుణంగా సంప్రదాయ వృత్తులకు కొత్త జీవం పోసే దిశగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడనుందనీ, ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ లంక, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఎన్. లతా దేవి వీడియో కాల్ ద్వారా పర్యవేక్షించగా వారికి, ట్రైనర్ మరికొండ నరసింహస్వామి కి కుమ్మర సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఖమ్మంపాటి మధుసూదన్, వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కాసుల లింగయ్య, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య, జిల్లా నాయకులు నీలకంఠం జయ రామకృష్ణ, చివ్వెంల మండల అధ్యక్షులు మద్రిపడగ నాగరాజు, శిక్షణ కొరకు విచ్చేసిన వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.



సగరుల హక్కుల సాధనకు కలెక్టరేట్ ఎదుట నిరసన..

బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి.. సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి..

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై భగీరథ మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి..

జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్









నల్గొండ నవంబర్ 16,(ప్రజా జ్యోతి):

సగరులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని, సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చి పాలకమండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సగర సంఘం పిలుపు మేరకు సోమవారం నల్గొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. సగరులను బీసీ-ఏలో చేర్చడంతో పాటు, 59వ జీవోను సవరించి కాంట్రాక్టు పనుల్లో రిజర్వేషన్ శాతం పెంచాలని డిమాండ్ చేశారు. సగరులను నిర్మాణ కార్మికులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై భగీరథ మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.దీక్ష అనంతరం జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రధాన కార్యదర్శి బలుగురి కరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగురి ప్రవీణ్ సాగర్, మహిళా అధ్యక్షురాలు నేర్లకంటి వసంత సాగర్, మాజీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కంచర్ల అంజయ్య సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు నేర్లకంటి సుధాకర్ సాగర్ తదితరులు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

గౌరీ శంకర్ రైస్ మిల్లు పై ప్రజావాణిలో రైతు ఫిర్యాదు

- ఒక ధర చెప్పి, రసీదులో తక్కువ నమోదు

- తరుగు, హమాలీ పేరిట అక్రమ వసూళ్లు- డబ్బులు అడిగితే బూతులతో వేధింపులు

- వే బ్రిడ్జి తూకంపై రైతు అనుమానం

పెన్ పహాడ్ , నవంబర్ 16:

ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లు యాజమాన్యం అక్రమ తరుగు, అనధికారిక కోతలతో రైతులను నిలువునా దోచుకుంటోందని ఆరోపిస్తూ పెన్ పహాడ్ మండలం గుడిబండ తండాకు చెందిన భూక్య వీరేందర్ నాయక్ సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు మండల తహశీల్దార్ కి ప్రజావాణి లో అధికారికి వినతిపత్రం సమర్పించారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 3వ తేదీన మాచారం గ్రామంలోని గౌరీ శంకర్ రైస్ మిల్లులో 28 క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయించారు. క్వింటాకు రూ. 3,700 ఇస్తామని నమ్మించిన మిల్లు యాజమాన్యం, రసీదులో మాత్రం రూ. 3,650 మాత్రమే నమోదు చేసింది. డబ్బులు ఇచ్చే రోజు పూర్తి మొత్తం ఇస్తామని చెప్పి,తీరా ఇప్పుడు అడిగితే అసభ్య పదజాలంతో దూషిస్తూ అవమానిస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి తోడు నిబంధనలకు విరుద్ధంగా 28 క్వింటాళ్లకు 30 కేజీల అదనపు తరుగు, నూటికి రూ.1.50 సీసీ కటింగ్, హమాలీ రూ. 400,వే బ్రిడ్జి రూ.100,గుమస్తా రుసుం రూ.80, ట్రాక్టర్ మామూలు రూ.60 చొప్పున అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు. సదరు మిల్లులోని వే బ్రిడ్జి తూకంలోనూ అవకతవకలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు.రైతులను మోసం చేస్తున్న గౌరీ శంకర్ రైస్ మిల్లుపై,వే బ్రిడ్జిపై పూర్తిస్థాయి విచారణ జరిపి, తనకు రావాల్సిన న్యాయబద్ధమైన డబ్బులను ఇప్పించడంతో పాటు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు అధికారులను కోరారు.



పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి..

- రూ.7,500 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలతో విద్యార్థుల ఇబ్బందులు..

- సంక్షేమ హాస్టళ్ల మెస్, కాస్మోటిక్ ఛార్జీలూ చెల్లించాలి..

- కలెక్టర్‌కు ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం వినతి..

నల్లగొండ, నవంబర్ 16

(ప్రజాజ్యోతి):



రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.7,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కట్టెల శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ ఛార్జీలను కూడా వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్టెల శివకుమార్ మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, బహుజన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు సంబంధించిన మెస్, కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెండింగ్‌లో ఉండటంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర గౌరవ సలహాదారులు కందుల విజయకుమార్, పెన్షనర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షులు, గౌరవ సలహాదారు జానీ మియా, స్టేట్ కమిటీ సభ్యుడు సాల్మన్ రాజ్, ఉపాధ్యక్షులు సురేందర్ నాయక్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు సింగ్రనైజేషన్ ప్రారంభం

- యాదాద్రి సర్కిల్ సూపర్ డేటింగ్ ఇంజనీర్ సురేష్

ఆలేరు నవంబర్ 16 (ప్రజాజ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో సిరి ఎనర్జీ అండ్ కార్బన్ అడ్వైజరీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ పూజా సురక్ష ఏవంమ్ ఉత్తను మహా అభియాన్ పథకం కింద ఏర్పాటుచేసిన నాలుగు మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు ఇంక్రినైజేషన్ యాదాద్రి సర్కిల్ సూపర్డేటింగ్ ఇంజనీరు సురేష్, బోనగిరి డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రస్తుత కాలంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకొని భవిష్యత్తులో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో సోలార్ విద్యుత్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులు సౌర విద్యుత్ ఉత్పత్తి రంగంలో భాగస్వాములై ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామంలోని 33 /11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి అనుసంధానమైన నాలుగు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ద్వారా స్థానిక విద్యుత్ వ్యవస్థకు అదరపు విద్యుత్ అందుబాటులోకి రావడంతో పాటు పునరుత్పరణ విద్యుత్ ఉత్పత్తి ప్రోత్సాహం లభించనుందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన విద్యుత్ పనులు నిర్మాణం బాధ్యతలను తిరుమల ఎలక్ట్రికల్ వర్క్స్ కాంట్రాక్టర్ ఫారునంది భాస్కర్ చేపట్టి విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సౌర విద్యుత్ రైతులు ఆర్థిక అభివృద్ధికి గ్రామీణ ప్రగతికి పర్యావరణ పరిరక్షణకు బాటలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి తూక్య నాయక్, ఏఈ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



నేడు శాలిగౌరారం మండలంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం

శాలిగౌరారం/ నల్లగొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16

:(ప్రజా జ్యోతి)

శాలిగౌరారం లోని 132/33 కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో 17 న మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని శాలిగౌరారం విద్యుత్ ఏఈ శ్రీధర్ తెలిపారు.మరమ్మత్తు పనుల కారణంగా సుమారు 5 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందన్నారు.మరమ్మత్తులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు, రైతులు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని కోరారు.

ప్రజాసేవలో పంది శ్రీను ఆదర్శం

- విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి, నవంబర్ 16,(ప్రజాజ్యోతి:

మండలంలోని చింతకుంట్ల గ్రామంలో సోమవారం పంది శ్రీను మొదటి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి పంది శ్రీను చేసిన కృషి అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన అంకితభావంతో పనిచేశారని గుర్తుచేశారు. భౌతికంగా దూరమైనా ఆయన సేవలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పి ఎ సి ఎస్ చేర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం.ఏ. సిరాజ్ ఖాన్, నాయిని మాధవరెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, ఊట్కూరి వేమన్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, తేరా సత్యం రెడ్డి, తిప్పర్తి రుక్మారెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, రామవత్ రవి నాయక్, ఎర్ర కృష్ణ, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా!

– హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) అండగా నిలుస్తోందని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులైన మారోజు నాగశ్రీ, బొడ్డుపల్లి ధనమ్మ,చింతకాయల ఎల్లమ్మ,మర్రి పద్మ,రాపోలు నాగమణి,దొడ్డు కోటేష్‌లకు ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య ఖర్చుల భారంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని



తెలిపారు.ఇలాంటి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడంతో పాటు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో ప్రభుత్వ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల ఏసురాజు,కౌన్సిలర్ సలహాదారులు నకిరెకంటి సైదులు,ఎండీ మజహర్ మొహినుద్దీన్,పిల్లి ఆంజనేయులు,ఎడవల్లి రంజిత్, కొమనబోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి

ఆలేరు నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి ఆరోపించారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకపక్క వెళ్లివ ప్రభావం ప్రజలను రైతులను కూలీలను భయభ్రాంతులకు గురి చేస్తుంటే ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఏమాత్రం ఆలోచించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రలలో ఉన్నాయని ఆరోపించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు అడివయ్య, ప్రధాన కార్యదర్శి కుమార్, గౌరవాధ్యక్షులు సోమయ్య ఉపాధ్యక్షులు సహదేవ్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సీత, ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, బాల మల్లేష్ కొమురయ్య అంజయ్య రాఘవరెడ్డి వీరయ్య బాలయ్య మధుసూదన్ రెడ్డి పద్మ సుదర్శన్ సిద్దేశ్వర్ చంద్రయ్య వెంకటేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

802 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





ఆలేరు నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దినేష్ గార్డెన్లో ఏర్పాటుచేసిన అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయుత పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ఆలేరు మండలం తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన 802 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందించమన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం పని చేస్తుందని సమాజంలోని పేదలు వృద్ధులు దివ్యాంగులు ఒంటరి మహిళలు ఇతర అర్హులైన వర్గాలకు అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. నూతనంగా పెన్షన్ మంజూరైన 802 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం సంతోషకరమైన విషయం అని గుర్తు చేశారు. పెన్షన్ ద్వారా లబ్ధిదారులకు ప్రతినెల ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారు దివ్యాంగులు ఒంటరి మహిళలు మరియు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ఈ పెన్షన్ ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం మరియు అభివృద్ధిని సమాంతరంగా కొనసాగిస్తున్న ప్రజాపాలన ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అర్హులైన ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకుండా ఉండ కూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని



ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందు బాటులో మీ ఎమ్మెల్యే ఉంటాడని ఆలేరుకు సేవ చేయడానికి వచ్చానాని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాల మణి భాస్కర్, డిఆర్డిఓ నాగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్‌రెడ్డి, మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాం జనేయ ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, కౌన్సిలర్లు మరియమ్మ మార్క్, కళ్యాణి మధు, పాసికంటి సంపత్, పస్తం ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, నీరజ, పలు గ్రామాల సర్పంచులు కంతి మధు, ఇందూరి యాదిరెడ్డి, సుధారాణి శ్రీపాల్ రెడ్డి, పశుల సతీష్ రెడ్డి, కుమారస్వామి, జూకంటి అనిల్, సిరిమతి రేణుక నరసయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన

పాలకీడు, నవంబర్ 16(ప్రజా జ్యోతి):



ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ఎనిమిదో వార్డు నెంబర్ ఎస్.కె జానీ మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గ్రామ కార్యదర్శితో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాబు, గ్రామస్థులు, హనుమంత్ రావు, సైదులు, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సౌండ్ సిస్టంలు అందజేసిన దాస్ సేవాసమితి

చిట్యాల నవంబర్ 16 (ప్రజా జ్యోతి):



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా దాస్ సేవా సమితి ప్రతి సంవత్సరం అందిస్తున్న సహకారంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం మొత్తం 30 పాఠశాలలకు సౌండ్ సిస్టంలు అందించాలని సమన్వయకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు అభ్యర్థించారు. ఆ అభ్యర్థన మేరకు మొదటి విడతగా చిట్యాల మండలంలోని 9 పాఠశాలలకు సౌండ్ సిస్టంలను హైదరాబాద్‌లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. వీటిలో ఎంపీపీఎస్ పాఠశాలలు బోయగుబ్బ, నేరెడ, చిట్యాల, చిన్నకాపర్తి, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి కాగా ఎంపీయూపీఎస్ పాఠశాలలు పిట్టంపల్లి, తాళ్లవెల్లంల, పెరేపల్లి ఉన్నాయి. ఈ సౌండ్ సిస్టంలను విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలకు వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్న దాస్ సేవా సమితికి, సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్న చెన్నూరు నర్సింగరావుకు ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు.

పెన్షన్ పంపిణీ.. పేదల ఇంట ఆనందం....

గోపతండలో ఘనంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం..

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాలతో లబ్ధిదారులకు పింఛన్ల అందజేత...

సర్పంచ్ భూక్య బిక్కు నాయక్ చేతుల మీదుగా పంపిణీ...

మోతె నవంబర్16 (ప్రజాజ్యోతి)



పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల లబ్ధిదారుల జీవితాలకు భరోసాగా నిలుస్తున్నాయని గోపతండ గ్రామ సర్పంచ్ భూక్య బిక్కు నాయక్ అన్నారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మోతె మండల పరిధిలోని గోపతండ గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య బిక్కు నాయక్ అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాలోతు ఈశ్వరి రవి, కార్యదర్శి సురేష్, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు, వార్డు సభ్యులు గుగులోతు బాసు, అశ్విని, గుగులోతు రాములు, మాజీ ఉపసర్పంచ్ గుగులోతు సీతమ్మ, కొర్ర సాయికుమార్, గుగులోతు మాలు, పెన్షన్ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి లో నూతన చేయూత పింఛన్ల పంపిణీ

నార్కట్ పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన చేయూత పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో ఆఫీసులో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి, మాధవ ఏదవల్లి, పోతినేనిపల్లి, ఏపీ లింగోటం గ్రామాలకు చెందిన లబ్ధిదాలకు పింఛను పత్రాలను అందజేశామని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలో లక్షకు పైగా లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, వికలాంగులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలకు ఈ దఫా పింఛన్లు అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసిన, వాటిని భరిస్తూ ఈ ప్రభుత్వం సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు సౌకర్యం, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు కల్పిస్తుందని అన్నారు. నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద్ మోహన్ రెడ్డి, సర్పంచులు జేరిపోతు పోతుల భరత్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాయం శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తులఉషయ్య, బింగి కొండయ్య, అయితే రాజు యాదయ్య, మచ్చ ముత్యాలు జయసుధ, ఎంపీడీవో ఉమేష్ కుమార్, దాసరి రాజు, యేష బోయిన మల్లేష్ యాదవ్ (బద్రి) పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ నాయకులు ఎండీ నాజిమ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు సన్మానం



భువనగిరి,నవంబర్ 16 (ప్రజాజ్యోతి)



భువనగిరి పట్టణ బి ఆర్ ఎస్ యువ,నాయకులు ఎండీ నాజిమ్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగాప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సోదరులకు,శాలువాతో సత్కరించి స్వీట్ అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా నాజిమ్ మాట్లాడుతు నిజాన్ని నిర్భయంగా రాసి,ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తూ తమ మీడియా ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్ట్ సోదరులు భవిష్యత్ లొ ఇంకా ముందుకు సాగాలని అన్నారు.సన్మాన కార్యక్రమం లొ సీనియర్ జర్నలిస్ట్ కూరెళ్ల మల్లేశం,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఐ జె యు,మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్.అక్రిడేషన్ కమిటీ మెంబర్ ఎండీ సుజావద్దీన్, మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఇష్తియాక్ అహ్మద్,సీనియర్ అడ్వకేట్ హమీద్ పాషా సీనియర్ పాత్రికేయులు కొడారి వెంకటేష్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండీ కాజిమ్,ఎండీ ముస్తఫా,ఎండీ జిషాన్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రైతు సంఘం బహిరంగ సభ విజయవంతం

- సభకు తరలివచ్చిన రైతులు, కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు

- రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

బెల్లంకొండ సత్యనారాయణ । రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

నడిగూడెం, నవంబర్ 16,ప్రజా జ్యోతి:

నల్లగొండలో నిర్వహించిన ఆలిండియా రైతు సంఘం భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, విలేకరులకు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరి సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు రైతాంగానికి, కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని విమర్శించారు. రైతుల భూములపై హక్కులను దెబ్బతీసే విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా యాప్ వంటి నిబంధనలతో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందకుండా ఇబ్బందులు సృష్టించడం సరికాదన్నారు .రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంటలకు ధర నిర్ణయించే అధికారం రైతులకు కల్పించాలని కోరారు. అదేవిధంగా 55 సంవత్సరాలు నిండిన రైతు దంపతులకు ఒక్కొక్కరికి నెలకు రూ.10 వేల చొప్పున గౌరవ పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు, వ్యవసాయ కార్మికులు, కర్షకులు, కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం



భవిష్యత్తులో నిర్వహించే పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బెల్లంకొండ సత్యనారాయణ కోరారు.

అర్హులందరికీ చేయూత పెన్షన్ అందిస్తాం - ఎమ్మెల్యే వేముల



చిట్యాల నవంబర్ 16 ప్రజా జ్యోతి

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీలో ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం చిట్యాల వ్యవసాయ మార్కెట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలో 4 లక్షలకు పైగా లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, వికలాంగులు, చేనేత కార్మికులు, వితంతువులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలకు ఈ దఫా పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్లు అప్పు చేసినా, వాటిని భరిస్తూ ఈ ప్రభుత్వం సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్ సౌకర్యం, పేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు కల్పించిందని అన్నారు. నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్



నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీకి నూతన మున్సిపాలిటీ బిల్డింగ్ మంజూరు అయ్యిందని, త్వరలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మరియు 30 పడకల దవాఖానా మున్సిపాలిటీకి మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ్,కుమార్ ఎంపీడీవో పాండు,మున్సిపల్ కమిషనర్ గురులింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద్ మోహన్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు నాగిళ్ళ సుధాకర్, గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, దేశపాక లత రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, బొబ్బలి సందీప్ రాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాస్,టౌన్ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు కాంగ్రెస్ నాయకులు పాటి నర్సిరెడ్డి,ఇబ్రహీం,కోసనం అశోక్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అంగరక్షకుడి మరణం.. కన్నీటి పర్యంతమైన జానారెడ్డి!

హాలియా,నవంబర్16,(ప్రజా జ్యోతి)

గత 10 సంవత్సరాల నుంచి అంగరక్షకుడిగా సేవలందించిన శ్రీరాముల బుచ్చయ్య ఆదివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు.తెలుసుకున్న మాజీ మంత్రి,సీనియర్ రాజకీయ నాయకులు,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.శ్రీరాముల బుచ్చయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బుచ్చయ్యతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ జానారెడ్డి భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారు. అనంతరం బుచ్చన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని,తన తరఫునే కాకుండా ప్రభుత్వం తరఫున కూడా అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.తనతో ఎంతోకాలం అనుబంధం కలిగి,నమ్మకంగా విధులు నిర్వహించిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని జానారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేయస్) మహాసభలకు అరూరి శ్రీను ఎంపిక....

చిట్యాల నవంబర్ 16 ప్రజా జ్యోతి

నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు సంఘం అఖిల భారత 36 వ మహాసభలకు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను ఎంపికైనట్లు తెలిపారు.ఈ మేరకు ఆయన సోమవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన అరూరి శ్రీను మొదటి సారి జాతీయ మహాసభలకు ఎంపికైనందున హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల లో పని చేసిన తాను, రెండు పర్యాయాలు యం పి టి సి మెంబర్ గా ప్రజల ఓట్ల తో గెలిచి, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.తమను మహాసభలకు ఎంపిక చేసిన జాతీయ రాష్ట్ర, జిల్లా రైతు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మిర్యాలగూడ, నవంబర్ 16,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి శివారులో సోమవారం జరిపిన పోలీసుల తనిఖీలలో ఇలాంటి అనుమతులు లేని రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టుబడినట్లు రూరల్ ఎస్సై ఉప్పు నగేష్ తెలిపారు.కామెపల్లి పల్లె గూడెం కు చెందిన ఉత్తర్ల గోపిక చెందిన ట్రాక్టర్ పై డ్రైవర్ నారాయణ సతీష్, సల్లోజు సతీష్ కి చెందిన ట్రాక్టర్ పై డ్రైవర్ నల్ల మేకల చందు లు మూసీ నది నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక లోడుతో మిర్యాలగూడ వైపు వస్తుండగా ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎస్సై వాటిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని, పట్టుకున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లను జిల్లా మైనింగ్ అధికారి వద్దకు తగు చర్యల నిమిత్తం పంపడం జరుగుతుందని ఎస్ ఐ నగేష్ తెలిపారు. ముందస్తు అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

నూతనకల్. నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అంద చేసినట్టు నూతనకల్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న పేర్కొన్నారు.. మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాట్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్తకు గాదరి కిషోర్ అండదండలు బీఆర్ఎస్ ఆదరణ ఉంటోందన్నారు వెంకన్న.. ఈ కార్యక్రమంలో మాజీ వైఎస్ ఎంపిపి జక్కి పరమేష్, మన్యం రమేష్, పెద్దింటి మధు, ఏర్పుల కిరణ్, కనకటి లింగయ్య, కాట్ల సత్యనారాయణ, సైదులు, సతీష్, ఆంజనేయులు, రాంమల్లు, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..



నాభి శిల పున ప్రతిష్టాపన

వలిగొండ నవంబర్ 16 (ప్రజాజ్యోతి న్యూస్):

వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో నాభి శిల పున ప్రతిష్టాపన లో భాగంగా సోమవారం గ్రామ పొలిమరలో పొత్తిపోయుట, హోమం, ప్రతిష్టాంగ హోమం, యంత్ర స్థాపన, ప్రాణ ప్రతిష్ట, కళన్యాసం, దిష్టికుంభం, మహా పూర్ణాహుతి, రుత్విక్ సన్మానం, దేవ ఆశీర్వచనం, బొడ్రాయికి బోనాల సమర్పణ, అనంతరం గ్రామదేవతలకు బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో, శివసత్తుల పూనకాలతో బోనాలు సమర్పించారు. గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, యాదవ హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాబట్టి మంజుల ఉప్పలయ్య, ఉప సర్పంచ్ మంటుపల్లి శ్రావణ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కావటి లింగయ్య, జాల కొండయ్య, పీసరి మల్లారెడ్డి, వేల్పుల దేవనర్సయ్య, వేల్పుల వెంకటయ్య, గండు లింగారెడ్డి, నల్ల సత్తిరెడ్డి, పీసరి వెంకట్ రెడ్డి, నార్కట్పల్లి నరసయ్య, నరాల భూపాల్, కావటి సాయి, పాక రాజ్ కుమార్, పడకంటి పాండు చారి, ఓర్సు స్వామి, కావటి బిక్షం, కాబట్టి రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలంటూ వినతి

వలిగొండ నవంబర్ 16 (ప్రజాజ్యోతిన్యూస్)

:పుట్టుకతో చెవుడు, మూగ దివ్యాంగురాలైన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలంటూ మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన లోడే అంజమ్మ సోమవారం గ్రీవెన్స్ డే లో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. తనకు 15 సంవత్సరాలు నిండిన కుమారుడు ఉన్నాడని, తన భర్త 15 సంవత్సరాల క్రితం మరణించడంతో దిక్కుతోచని స్థితిలో జీవనం గడుపుతున్నానని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ ద్వారా అదేవిధంగా రోజువారి కూలీతో తన కుమారుడిని చదివించుకుంటూ నివసించడానికి ఇల్లు లేకుండా దుర్భర జీవితం గడుపుతున్నానని తను వినతి పత్రంలో తెలియజేశారు. గతంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నానని, అయినా ఇల్లు మంజూరు కాలేదని, రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా తనకు ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.



మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే..

నూతనకల్. నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సోమవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామానికి చెందిన రామ సహాయం జనార్దన్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. అనంతరం నూతనకల్ గ్రామానికి చెందిన పేరం రమేష్ తండ్రి వెంకయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బచ్చలకూరి శ్రీను తండ్రి చిన్న వెంకన్న మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఎర్రపహాడ్ సర్పంచ్ గాడిదల లింగరాజు యాదవ్, నాయకులు చూడి లింగారెడ్డి, మొగుళ్ల వెంకన్న, ఉప్పుల వీరయ్య యాదవ్, వీరమల్ల యాదగిరి, రవీందర్ రెడ్డి, మూరగుండ్ల సైదులు, బత్తుల విద్యాసాగర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు..



పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ భరోసా

- జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ గుండు రామాంజిగౌడ్

గరిడేపల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథ కాన్ని అమలు చేస్తోందని సూ ర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ అన్నారు.సోమ వారం గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో ఇందిర మ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడు పగిళ్ల ఎలేంద్ర భాస్కర్ ఇంటి నిర్మాణానికి ఆయన ముగ్గు పోసి శంకుస్థాప న చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిం చి సొంతింటి కలను నిజం చేస్తోందన్నారు.ఇల్లు ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన జీవితాన్ని అందిస్తుంద ని,ఇందిరమ్మ ఇళ్లు పేదల జీవితా ల్లో కొత్త వెలుగులు నింపుతాయ ని పేర్కొన్నారు.నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యోగి,గ్రామ కార్యదర్శి సునీత, వార్డు సభ్యులు గుండు ఉష, నరసింహ,గుండు లక్ష్మమ్మ, గురవయ్య,లబ్ధిదారుడు పగిళ్ల ఎలేంద్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రమణారెడ్డి వర్ధంతి వేడుకలు

వలిగొండ నవంబర్ 16 (ప్రజాజ్యోతి న్యూస్):

వలిగొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సుదీర్ఘ కాలం వలిగొండ పట్టణానికి సర్పంచ్ గా సేవలందించిన మాజీ సర్పంచ్ కుంభం రమణారెడ్డి 24 వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రమణారెడ్డి 40 సంవత్సరాలు ఏకధాటిగా సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించి పేద ప్రజలకు ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. వలిగొండ పట్టణ అభివృద్ధిలో తన పాత్ర కీలకంగా ముద్రపడిందని, తన సొంత భూమిని వలిగొండలోని బస్టాండ్, విద్యుత్ సబ్‌స్టేషన్, పిఏసిఎస్ కార్యాలయం కోసం, పేద, మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు ఇండ్ల నిర్మాణం కోసం త్యాగం చేశారని ఆయన త్యాగాన్ని కొనియాడారు. పట్టణ కేంద్రంలో రోడ్లు, మంచినీటి సదుపాయం కోసం వినలేని కృషి చేశారని వారన్నారు. వలిగొండ పట్టణ అభివృద్ధి కోసం రమణారెడ్డి చేసిన సేవలను ఎన్నటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి, నాయకులు బత్తిని లింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ, వలిగొండ పట్టణ అధ్యక్షులు పోలెపాక జానకి రాములు, పబ్బు సురేందర్, కొండూరు భాస్కర్, పోలేపాక లచ్చయ్య, బంధారపు లింగస్వామీ, సీలోజు శ్రీరాములు, కూర శ్రీనివాస్, చిలుగూరి సత్తిరెడ్డి,పంజాల రమేష్,కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఘాతంతో మహిళ మృతి

చింతలపాలెం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

విద్యుత్ షాక్ తగిలి ఓ మహిళ మృతి చెందిన ఘటన చింతలపాలెం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యర్రగొల్ల ఉపేంద్ర ఈ నెల 15వ తేదీ సాయంత్రం ఇంట్లో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. మృతురాలి చిన్న కుమారుడు పవన్ ఇంటి వద్దకు వెళ్లి చూడగా తలుపులు మూసి ఉండటంతో పలుమార్లు పిలిచినా తల్లి స్పందించలేదు. దీంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు ఇంటికి వెళ్లి చూడగా నేలపై పరచిన చాపపై మృతి చెంది కనిపించింది. ఆమె చేతికి ఎక్స్‌టెన్షన్ బాక్స్‌కు సంబంధించిన విద్యుత్ వైరు తగిలి ఉండటంతో పాటు, ఆ వైరు కాలిపోయి ఉన్నట్లు గుర్తించారు. ఎక్స్‌టెన్షన్ బాక్స్ స్విచ్ ఆన్ లేదా ఆఫ్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిలి షాక్‌కు గురై మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. ఎస్సై పరమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువత స్వశక్తితో ఎదగాలి

చింతలపాలెం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, ఎస్సై పి. పరమేష్ సూచించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎం ఫంకీ జోన్ మెన్స్ వేర్ షాప్‌ను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని సతీష్ వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టుదల, కృషితో వ్యాపార రంగంలో రాణించి స్వశక్తితో ఎదగాలని యువతకు సూచించారు. స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షిం చారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించిన సతీష్‌ను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఏర్పాటు హామీని నెరవేర్చాలంటూ ఎమ్మెల్యే కి జిల్లా సాధన సమితి వినతి

మిర్యాలగూడ, నవంబర్ 16,(ప్రజాజ్యోతి):



గత ఎన్నికల సమయం లో మిర్యాలగూడ ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలంటూ సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్)ని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించి కోరారు జిల్లా సాధన సమితి నాయకులు . ఈ సందర్భంగా పలువురు జిల్లా సాధన సమితి నాయకులు మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ప్రజల చిరకాల ఆకాంక్ష అని, జిల్లా ఏర్పాట్లు చేసే విషయంలో ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లాలని కోరారు. మిర్యాలగూడ కంటే అతి తక్కువ జనాభా, వనరులు లేని వాటిని జిల్లాగాచేశారని, అన్ని సౌకర్యాలు, భౌగోళికస్వరూపం, సిమెంట్ పరిశ్రమలు, రైస్ ఇండస్ట్రీ, రైల్వే లైను ఉన్న మిర్యాలగూడను జిల్లా చేసేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు తమ్మడ బోయిన అర్జున్, ఖాజా హామీదుద్దీన్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోతు, దశరథ నాయక్, విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ , అంబటి శ్రీనివాస్ , బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు,బీఎస్పీ నియోజకవర్గ దినేష్ ,ఎంసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కాశి, జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి మునీర్, ఉపేందర్, అశోక్, ఉపేందర్ బొమ్మల శ్రీనివాస్, నాయిని భాస్కర్, క్రాంతి చిలుకూరి రవీందర్, చిలుకూరి అభినవ్, దాశరాజు హరి,నాయి భాస్కర్,కిరణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే వార్షికోత్సవంలో సుధాకర్ రాజుకు సన్మానం

హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి)



హైదరాబాద్ కోటిలోని ఐఎంఏ హాల్ లో ఆదివారం మీడియా టుడే 15వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కూరపాటి వెంకట సుధాకర్ రాజును సన్మానించారు.తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు, మీడియా టుడే ఎడిటర్ రాజారెడ్డి, సీఈవో కె.కోటేశ్వరరావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, మామిడి సోమయ్య, పాశం యాదగిరి, పీఐబీ న్యూఢిల్లీ ప్రతినిధి ప్రియాంక ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు.కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సుధాకర్ రాజు మాట్లాడుతూ తనకు ప్రోత్సాహం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ మీడియా టుడే మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

అధికారులకు మంత్రి వాకిటి శ్రీహరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశం

యాదాద్రి భువనగిరి :

రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖేలో ఇండియా క్రీడలకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి జిల్లాలో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రధానమంత్రి కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి అంశాన్ని ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని ఆదేశించారు. క్రీడా వేదికలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.డిసెంబర్ 11 నుంచి 22 వరకు 12 రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో దేశవ్యాప్తంగా 6 వేల మందికి పైగా క్రీడాకారులు,



1,800 మంది సహాయక సిబ్బంది పాల్గొననున్నట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 29 క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించనుండగా, 27 పతక క్రీడలు, రెండు ప్రదర్శన క్రీడలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా 'నీలమణి'ని అధికారిక మస్కట్‌గా ఎంపిక చేసినట్లు వివరించారు.హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, హనుమకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పోటీలు



నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలు, గురుకులాల్లో విద్యార్థులకు క్రీడలపై అవగాహన కల్పించాలని, టార్చ్‌లైట్ ర్యాలీలు నిర్వహించి యువతను భాగస్వాములను చేయాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని అధికారులు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా యువజన, క్రీడల అధికారి ధనంజనేయులు, జిల్లా విద్యాధికారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం లేదు.. సమన్వయం లేదు..

నామమాత్రంగా ప్రారంభం

చింతలపాలెం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

చింతలపాలెం మండలంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా దేశముఖ్ ప్రారంభించారు. అయితే కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి సంబం ధించి మార్కెట్ అధికారులు ముందస్తుగా రైతులకు ఎలాంటి సమాచారం అందించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పత్తి కొనుగోళ్లకు సంబంధించిన కీలకమైన కేంద్రం ప్రారంభిస్తున్న ప్పటికీ రైతులకు కనీస అవగాహన కల్పించకపోవడం, కార్యక్రమం గురించి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో పాటు, సంబంధిత అధికారుల నుంచి కూడా ఎలాంటి సమన్వయం లేకుండానే ప్రారంభోత్సవం నిర్వహించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతులకు ఉపయోగపడాల్సిన కొనుగోలు కేంద్రం ప్రారంభం నుంచే సరైన ప్రచారం, సమన్వయం లేకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



కార్తీకోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి

భువనగిరి నవంబర్ 16 (ప్రజాజ్యోతి న్యూస్):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఈ నెల 20 నుంచి 22 వరకు నిర్వహించనున్న కార్తీకోత్సవం--2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం దేవస్థాన ప్రధాన కార్యాలయంలో ఈవో జె. భవానీ శంకర్‌తో కలిసి ఉత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాస ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. దేవస్థాన చరిత్రలో తొలిసారిగా స్వామివారి సహస్రనామాలతో కోటి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. లోక కల్యాణం, ప్రజల సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలకు భక్తులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు శాఖ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆర్టీసీ అదనపు బస్సులు నడపాలని, విద్యుత్, తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. ఆలయ



పరిసరాల్లో పారిశుద్ధ్యం, అగ్నిమాపక భద్రత, కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్తీకోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఏసీపీలు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవస్థాన ప్రధానార్చకులు తాండూరు వెంకటాచార్యులు, డిప్యూటీ ఈవో భాస్కర శర్మ తదితరులు పాల్గొన్నారు.

మాటల గారడీలు కట్టిపెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

రైతుల ఆగ్రహ సునామీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం

కేసీఆర్ హయాంలోని రైతు సంక్షేమాన్ని తిరిగి సాధించుకునేందుకే బీఆర్ఎస్ పోరాటం

- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 16, (ప్రజా జ్యోతి) :

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీలతో కాలయాపన చేస్తోందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండలం కేశంనేనిపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం రవీంద్ర కుమార్ మాట్లాడుతూ అడ్డగోలు హామీలు, అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాలు, విమర్శలు పక్కనపెట్టి ముందుగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రైతాంగం సగౌరవంగా జీవించిందని, 24 గంటల ఉచిత విద్యుత్, పుష్కలంగా సాగునీరు, సకాలంలో ఎరువుల పంపిణీ, పంట పెట్టుబడి సాయంగా రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లలో పకడ్బందీ వ్యవస్థ ద్వారా రైతులకు అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులకు విద్యుత్, సాగునీరు, యూరియా కొరతతో పాటు ధాన్యం విక్రయాల్లోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యలు సైతం ప్రజలను వేధిస్తున్నాయని పేర్కొన్నారు.రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, ఎరువులు అందించడంతో పాటు గతంలో అమలైన రైతు సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి కేసీఆర్ హయాంలో అమలైన రైతు సంక్షేమాన్ని తిరిగి సాధించుకునేందుకే బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనల్లో చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ, రూ.50 లక్షల లంచం కేసులో పట్టుబడి జైలుకు వెళ్లింది ఎవరో తెలంగాణ ప్రజలకు తెలుసని ఘాటుగా వ్యాఖ్యానించారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరికాదని, డొల్ల ప్రసంగాలతో ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. రైతుల ఆగ్రహం ఉవ్వెత్తున ఎగిసిపడితే ఆ సునామీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు.యూత్ డిక్లరేషన్ పేరుతో విద్యార్థులు, నిరుద్యోగులు,



యువతకు ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ధనబలాన్ని నమ్ముకుందని, యువత తమ సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని, కాంగ్రెస్ చేతిలో మోసపోయామని భావిస్తున్న ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, రైతు సంక్షేమం తిరిగి పూర్వ వైభవం పొందాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. కేసీఆర్‌కు ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని రవీంద్ర కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారు:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ రవి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రమావత్ యాదగిరి, వార్డు సభ్యులు రమావత్ నాగు, జటావత్ అచ్చి, రమావత్ హనుమంత్, కాంగ్రెస్ నాయకులు రామావత్ భగవాన్, భాస్కర్, అనిల్, బాల్ సింగ్, రమేష్, మూడవతు రెడ్డి, రమావత్ రమేష్, వెంకట్రామ్, దేవ్ సింగ్, బాలు నాయక్, బిక్షం, మోతిలాల్, దానవత్ సాంబ, రమావత్ ముఖేష్ తదితరులు ఉన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు:

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లగురి వల్లపు రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, దూదిపాల రాజేందర్ రెడ్డి, తోటకూరి పరమేష్, ఎర్ర యాదగిరి, బొడ్డుపల్లి మహేందర్, బొగది కృష్ణారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు : ఎస్సై

వలిగొండ నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని సుంకిశాల గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పులిగిళ్ల గ్రామానికి చెందిన నక్కల వర్షిత్ రెడ్డి (17) మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ప్రత్యేక తరగతులకు హాజరై స్నేహితుడు సాయి చరణ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వర్షిత్ రెడ్డి మృతి చెందాడు. సాయి చరణ్‌కు చికిత్స కొనసాగుతోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులు, తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

శివాలయంలో కోటి సోమవారం వేడుకలు

రామన్నపేట, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

మునిపంపుల గ్రామ శివాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా కోటి సోమవారం వేడుకలు జరిగాయి. శ్రవణా నక్షత్రం, సప్తమి తిథి కలిసి రావడంతో ఈ సోమవారానికి విశేష ప్రాధాన్యం ఉంది.ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, శ్రావణి దంపతులు స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శనం చేసుకున్నారు.కార్యక్రమంలో మన్య పద్మా రెడ్డి, ఎంపీటీసీ గాదె పారిజాత, గజ్జల రాము, బాల ఇస్తారి, బూడిద మధు, రవి, గాదె మసూర, లక్ష్మి, కవిత, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.





నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్

దేవరకొండ, నవంబర్ 16, (ప్రజా జ్యోతి) :

నేరేడుగొమ్మ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య నూతన గృహప్రవేశ వేడుకలో బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ పాల్గొని, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన గృహంలో అడుగుపెట్టిన వెంకటయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నూతన గృహం కుటుంబ సభ్యులకు ఆనందానికి, అభివృద్ధికి నిలయంగా మారాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేరేడుగొమ్మ మండల అధ్యక్షులు లోకసాని తిరుపతన్న, కేతావత్ పుల్‌సింగ్ నాయక్, నేనావత్ నరసింహ నాయక్ తదితర పార్టీ నాయకులు పాల్గొని వెంకటయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ధర్నా

రామన్నపేట, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

రామన్నపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రైతులతో కలిసి ధర్నా చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ కేంద్రాన్ని ప్రారంభించి నెల దాటినా ఇప్పటివరకు మాయిశ్చర్ కూడా తీయడం లేదన్నారు. రైతులను కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండీ ఆమీర్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కే



చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, బత్తుల వెంకన్న, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, నల్ల స్వామి, చొప్పరి నరసింహ, జెట్టి శివప్రసాద్, ఆవుల శ్రీధర్, చిన్నపాక రమేష్, బైకాని మహేష్, బుర్ర



శ్రీశైలం, నక్క నరేందర్, రవ్వ నరసింహ, కోనూరు లింగస్వామి, ముక్కాముల నరేందర్, బులుగుల కృష్ణ, ఎండీ మోసబ్, బసాని రాజు, బొడ్డు శ్రీకాంత్, బాలగోని భరత్, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల నియోజకవర్గానికి 894 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

నల్లగొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 16 : (ప్రజా జ్యోతి)

నల్గొండ: వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఖరారు చేసి ఎన్నికల సంఘానికి పంపించనున్నట్లు ఈఆర్ఓ, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టభద్రుల నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల తుది జాబితాపై చర్చించారు.గతంలో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో 605 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్యను 894కు పెంచుతూ ప్రతిపాదనలు రూపొందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అన్ని జిల్లాల నుంచి ప్రతిపాదనలు అందాయని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమ్మతితో ఈ ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ దశరథ్‌తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు లింగస్వామి, పిచ్చయ్య, తెలు అన్న రవి, ముంతాజ్, ఎంఐఎం ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.






కొత్త జాబ్ కార్డుల మంజూరులో జాప్యం.. డబ్బుల డిమాండ్‌పై ఆరోపణలు!

- వ్యక్తిగత పనుల అనుమతుల్లో రాజకీయ వివక్ష

చూపుతున్నారని ఫిర్యాదు - అర్హులందరికీ న్యాయం చేయాలి..

లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు



దేవరకొండ, నవంబర్ 16, (ప్రజా జ్యోతి) :

నేరేడుగొమ్ము మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం (వివిజి-ఆర్ఏఎం జి) అమలులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి బొమ్ము రామాంజనేయులు సంబంధిత అధికారులను కోరారు. కొత్త జాబ్ కార్డుల మంజూరులో జాప్యం, కార్డుల కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు, వ్యక్తిగత పనుల అనుమతుల్లో రాజకీయ పక్షపాతం వంటి అంశాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేద కుటుంబాలకు ఎలాంటి జాప్యం లేకుండా కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఒక్కో జాబ్ కార్డుకు



రూ. 1,000 చొప్పున డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, పశువుల నీటి తొట్లు, బోర్‌వెల్ రీఛార్జ్ పాయింట్లు తదితర వ్యక్తిగత ప్రయోజన పనులకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. రాజకీయ పక్షపాతంతో కొందరి దరఖాస్తులను పక్కన పెడుతున్నారనే ఫిర్యాదులపై అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి నిర్దిష్ట గడువు విధించాలని సూచించారు. పథకం అమలులో ఎలాంటి వివక్షకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సమానంగా ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పేద ప్రజలు, రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు అర్హులకు సక్రమంగా అందాలని, అధికారులు ఈ సమస్యలపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని బొమ్ము రామాంజనేయులు కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే పేద ప్రజలు, రైతుల హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ప్రతి మున్సిపాలిటీలో ఏబీసీ కేంద్రాల ఏర్పాటుకు స్థలాల గుర్తింపు: కలెక్టర్ బి. చంద్రశేఖర్





నల్లగొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 16: (ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లాలో కుక్కకాటు ఘటనలను నియంత్రించేందుకు ప్రతి మున్సిపాలిటీలో యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కేంద్రాల ఏర్పాటుకు తక్షణమే అనువైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.సోమవారం తన ఛాంబర్‌లో కుక్కకాటు నివారణకు చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కుక్కకాటు బాధితుల సంఖ్య తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కుక్కకాటు కేసులు అధికంగా నమోదవుతున్న మున్సిపాలిటీలు, ఇతర ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, కేసులు పెరగడానికి గల కారణాలను విశ్లేషించాలని ఆదేశించారు. ప్రత్యేకించి డిండి ప్రాంతంలో కుక్కకాటు ఘటనలు అధికంగా నమోదవుతున్నందున అక్కడ ఏబీసీ కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కుక్కలతో పాటు కోతులకు కూడా స్టెరిలైజేషన్ ప్రక్రియ చేపట్టేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని, ఎక్కడపడితే అక్కడ ఆహార వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్ల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి, ఆహార వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా నియంత్రించాలని సూచించారు. వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ తప్పనిసరిగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

- రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి -- గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

దేవరకొండ, నవంబర్,16, (ప్రజా జ్యోతి) :

గుడిపల్లి గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా, నిజమైన అర్హులైన నిరుపేదలకు మాత్రమే కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సొంత ఇళ్లు లేని నిరుపేదలు, ప్రస్తుతం అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు, ప్రభుత్వ క్వార్టర్లలో ఉంటున్న అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు.లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజమైన అర్హులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పాలకవర్గం సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని కోరారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అసలైన నిరుపేదలకు అందినప్పుడే దాని లక్ష్యం నెరవేరుతుందని సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.



రేపు చేయూత పెన్షన్ల పంపిణీ

- భారీగా తరలి రండి

- పున్న జగన్మోహన్

రామన్నపేట, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

రామన్నపేట జేపీ గార్డెన్ లో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగనుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్ తెలిపారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల ప్రొసీడింగ్ లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారని చెప్పారు.అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

- అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో జ్యోతిర్లింగాలకు జడ్జీ దంపతులు అభిషేకాలు

- కార్తీక మాస పుణ్య ఫలాలు ప్రజలందరికి కలగాలి

- కోదాడ సబ్ జడ్జీ సురేష్ కుమార్

కోదాడ టౌన్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని కోదాడ సబ్‌జడ్జి సురేష్ కుమార్ అన్నారు. సోమవారం కార్తీక మాసం సందర్భంగా కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో జ్యోతిర్లింగాలకు ఆయన దంపతులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కార్తీక మాసం పవిత్రతకు మారుపేరని, ఈ మాసంలో పూజలు చేయడం ఎంతో పుణ్యప్రదమని పేర్కొన్నారు. కార్తీక మాస పుణ్యఫలాలు ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జడ్జి దంపతులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చల్ల రామ్మూర్తి, ప్రముఖ న్యాయవాది గాలి శ్రీనివాస్ నాయుడు, కమిటీ సభ్యులు బొలిశెట్టి కృష్ణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సదాశివ ఆలయంలో కార్తీక దీపోత్సవం

రామన్నపేట, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)



రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ సదాశివ దేవాలయంలో సోమవారం కార్తీక దీపోత్సవం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి స్వామిని దర్శించుకున్నారు. దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం శోభాయమానంగా మారింది. భక్తులు శివునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి శశిధర్ స్వామి మాట్లాడుతూ కార్తీక మాసం అంటేనే దీపాల మాసమన్నారు. దీపం వెలిగించడం అంటే మనలోని చీకటిని, అజ్ఞానాన్ని తొలగించుకోవడమేనని చెప్పారు. దీపం జ్ఞానానికి ప్రతీక అని, ఇంట్లో దీపం వెలిగిస్తే లక్ష్మీదేవి కొలువుంటుందని, సుఖశాంతులు చేకూరుతాయని వివరించారు. పిల్లల ఆయురారోగ్యాలు, కుటుంబ ఐక్యత, పూర్వీకుల ఆత్మశాంతి కోసం కార్తీక దీపాలు వెలిగించాలన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల పట్టణంలో భక్తిభావం పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశార.



వట్టిమర్తి హైవే పక్కన హోటల్ నిర్మాణంపై సమగ్ర విచారణ జరపాలి

- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మేడి హరికృష్ణ

నల్లగొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న హోటల్ భవన నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్, వార్డు సభ్యుడు మేడి హరికృష్ణ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా హోటల్ నిర్మాణానికి గ్రామ పంచాయతీ నుంచి పొందిన అనుమతులు, అనుమతించిన అంతస్తుల సంఖ్య, భవన నిర్మాణ నిబంధనల అమలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పంచాయతీ అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలను పాటించకుండా భారీ భవన నిర్మాణం చేపడుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు, చెల్లించిన ఫీజులు, గ్రామ పంచాయతీకి సమకూరిన ఆదాయ వివరాలను బహిర్గతం చేసి ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను మేడి హరికృష్ణ కోరారు.



ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాల్లో కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి

వెట్టి చాకిరీకి తావులేకుండా చూడాలి -- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

కార్మికుల సంక్షేమానికి యజమానులు ప్రాధాన్యత ఇవ్వాలి

మైనర్లు, గర్భిణులు, బాలింతలతో పనులు చేయించొద్దు -- కలెక్టర్ ఆదేశం





నల్లగొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 16:(ప్రజాజ్యోతి)

నల్గొండ: ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు తదితర పరిశ్రమలు, పని ప్రదేశాల్లో పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడా వెట్టి చాకిరీకి తావులేకుండా చూడాలని, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా యజమానులు రక్షిత మంచినీరు, నివాసం, విద్య, వైద్యం తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీల సంక్షేమం, వెట్టి చాకిరీ నిర్మూలన తదితర అంశాలపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మైనర్లు, గర్భిణులు, బాలింతలను పనుల్లో నియమించుకోకూడదని స్పష్టం చేశారు. ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాల్లో పనిచేస్తున్న కార్మికుల పూర్తి వివరాలను ముందుగానే నమోదు చేయాలని, వారికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. కార్మికులు నివసించేందుకు అనువైన వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు సంబంధించిన వివరాలను నిర్దేశించిన ప్రొఫార్మాలో అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. అన్ని పని ప్రదేశాల్లో బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్మికుల పిల్లలకు విద్య, వైద్యం, ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సీఆర్‌పీలు, ఎంఈఓలు, ఏఎన్‌ఎంలు క్రమం తప్పకుండా పని ప్రదేశాలను సందర్శించి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికులకు విద్య, వైద్యం, రేషన్ తదితర సదుపాయాలు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలన్నారు.అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాల యజమానులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఉప కార్మిక సహాయ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాయి తయారీదారులపై మఠంపల్లి పోలీసుల ఉక్కుపాదం

- మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో మెరుపు దాడులు..

బెల్లం పానకం ధ్వంసం.. 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

మఠంపల్లి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

మఠంపల్లి మండలంలో నాటు సారాయి తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై మఠంపల్లి పోలీసులు కొరడా ఝుళిపించారు.జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిల్యానాయక్ తండా, బాడవ తండాతో పాటు మరో ప్రాంతంలో పోలీసులు ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ దాడుల్లో రెండు ప్రాంతాల్లో నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన మూడు ప్లాస్టిక్ డ్రమ్ముల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. మూడు ప్రాంతాల్లో కలిపి మొత్తం 10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలకు సంబంధించి రెండు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నాటు సారాయి తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరమని,ఇలాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే నాటు సారాయి తయారీదారులు,విక్రయదారులపై నిరంతర నిఘా కొనసాగిస్తామని, సమాచారం అందిన వెంటనే దాడులు నిర్వహించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాటు సారాయి నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.





ప్రజావాణి అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

బాలల ప్రత్యేక ప్రజావాణిలో ఐదు అర్జీలు స్వీకరణ





భువనగిరి నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)

ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 147 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సాధారణ ప్రజావాణితో పాటు ప్రత్యేక బాలల ప్రజావాణిని నిర్వహించినట్లు తెలిపారు.సాధారణ ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు అత్యధికంగా 71 అర్జీలు అందగా, మండల పరిషత్‌కు 17, గ్రామీణాభివృద్ధి శాఖకు 11, సంక్షేమ శాఖకు 8, సర్వే అండ్ ల్యాండ్స్, మున్సిపాలిటీలకు ఏడేసి, విద్యాశాఖకు 5, హౌసింగ్, ఉపాధి కల్పన శాఖలకు నాలుగేసి, ఇరిగేషన్‌కు 3, వైద్య ఆరోగ్యశాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయాలకు రెండేసి అర్జీలు అందాయి. ఎల్‌డీఎం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎస్సీ, బీసీ సంక్షేమం, సమాచార, ఆర్టీసీ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చినట్లు అధికారులు తెలిపారు.బాలల ప్రత్యేక ప్రజావాణిలో ఐదు అర్జీలు అందాయి. బొల్లేపల్లికి చెందిన ఈ. రాకేష్ తన తల్లి మరణించడంతో ఆమె లేబర్ కార్డు ద్వారా రావాల్సిన ఆర్థిక సహాయం ఇప్పించాలని కోరారు. చౌటుప్పల్‌కు చెందిన డి. జాహ్నవి తల్లిదండ్రులు మరణించడంతో వారసత్వ ఆస్తి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముస్తాలపల్లికి చెందిన పి. మౌనిక స్పాన్సర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పాటిమట్లకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని కీర్తన పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరగా, కొండగడపకు చెందిన విష్ణుప్రియ తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సీఈఓ శోభారాణి, హౌసింగ్ పీడీ అలివేలు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కేతేపల్లి ఎస్సైగా ఎం. రవికుమార్ బాధ్యతల స్వీకరణ



కేతేపల్లి / నల్గొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

కేతేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎం. రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ పోలీస్ రిజర్వ్ (వీఆర్) నుంచి బదిలీపై వచ్చిన ఆయన అధికారికంగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎస్సై పేర్కొన్నారు.